నమస్తే తెలంగాణ
నల్లగొండ
I | నల్లగొండ, శుక్రవారం 18 ఏప్రిల్ 2025 | NALGONDA

మారుమూల ప్రాంతాలకు బీఎస్ఎన్ఎల్ సేవలు విస్తరించాలి

- పోటీ ప్రపంచానికి బీటుగా పరిశోధనలపై దృష్టిపెట్టాలి
- ఎంపీ వద్దిరాజు రవిచంద్ర

సమావేశంలో పాల్గొన్న ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, బీఎస్ఎన్ఎల్ అధికారులు

రామగిరి, ఏప్రిల్ 17: మారుమూల ప్రాంతాలకు బీఎస్ఎన్ఎల్ సేవలను విస్తరించాలని రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర సూచించారు. గురువారం నల్గొండలోని బీఎస్ఎన్ఎల్ ప్రిన్సిపల్ జనరల్ మేనేజర్ ఆఫీసులో నిర్వహించిన టెలికం సలహా సంఘం సమావేశానికి వద్దిరాజు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పోటీ ప్రపంచంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా పరిశోధనలపై దృష్టిసారించాలని సూచించారు. కొండ ప్రాంతాల్లోని వారికి సేవలందించాలని నిర్దేశించారు. అంతరాయం లేని సేవలందించేందుకు క్షేత్రస్థాయి సిబ్బంది పనితీరును మెరుగుపరుచుకోవాలని సూచించారు. అంతకుముందు ఈ సమావేశానికి హాజరైన రవిచంద్రకు బీఎస్ఎన్ఎల్ ప్రిన్సిపల్ జనరల్ మేనేజర్ పాశ్యం వెంకటేశ్వర్లు డిప్యూటీ జీఎం గురువయ్య పుష్పగుచ్ఛం అందించి ఘన స్వాగతం పలికారు.

రజతోత్సవ సభకు గులాబీ దండు కదం తొక్కాలి

వరంగల్‌కు తరలివచ్చేందుకు సిద్ధమవుతున్న జనం
ఏ ఊరు వెళ్లినా కేసీఆరే మళ్లీ సీఎం కావాలంటున్నారు
తెలంగాణ కోసం నిత్యం పరితపించే ఏకైక పార్టీ బీఆర్ఎస్
రాష్ట్రానికి గులాబీ జెండానే దిక్సూచి
మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి, వేదికపై మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్యగౌడ్, బీఆర్ఎస్ భువనగిరి పార్లమెంట్ నియోజవకర్గ ఇన్‌చార్జి క్యామ మల్లేశ్

యాదగిరిగుట్ట, ఏప్రిల్17 : బీఆర్ఎస్ పార్టీ 25వ వసంతంలోకి అడుగిడుతున్న సందర్భంగా నిర్వహిస్తున్న రజతోత్సవ సభకు గులాబీ దండు కదం తొక్కాలని మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఈ నెల 27న వరంగల్ జిల్లా ఎల్కతుర్తికి లక్షలాదిగా తరలివెళ్దామన్నారు. యాదగిరిగుట్ట పట్టణంలోని మున్నూరుకాపు సత్రంలో గురువారం బీఆర్ఎస్ పార్టీ మండల, పట్టణ స్థాయి నాయకులు, కార్యకర్తల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోదీ భయాన్ని నిజం చేసేవిధంగా అన్ని రాష్ట్రాల్లో గులాబీ జెండా ఎగురవేసే రోజులు ముందే ఉన్నాయన్నారు. అనేక పార్టీలు వస్తాయి.. పోతాయని, బీఆర్ఎస్ పార్టీ మాత్రం ప్రజలతోనే కలిసి ముందుకెళ్తుందని చెప్పారు. పట్టిన జెండాను విడువకుండా ప్రజలను ఏకం చేసి ప్రత్యేక రాష్ట్రం సాధించిన కేసీఆర్.. స్వరాష్ట్రంలో ముఖ్యమంత్రిగా అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని గుర్తుచేశారు. ప్రపంచంలో ఎక్కడా లేని పథకాలు మనదగ్గర అమలు చేశారన్నారు. పదేండ్ల పాలనలో తెలంగాణకు దేశంలోనే అగ్రభాగాన నిలబెట్టిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. బీఆర్ఎస్ హయాంలోనే జల కళ ఉట్టిపడిన చెరువులు, కుంటలు, కాల్వలు నేడు ఎండిపోయి కనిపిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పంటకు నీళ్లు లేక రైతులు దెబ్బతిన్నారన్నారు. కేసీఆర్ హయాంలో సాగు, తాగునీటికి ఏనాడూ ఇబ్బంది లేదన్నారు. ఇప్పటికిప్పుడు ఎన్నికలు వస్తే కేసీఆర్ ప్రభుత్వం ఏర్పాటవడం ఖాయమని తెలిపారు. తెలంగాణ కోసం అనునిత్యం పరితపించే ఏకైక పార్టీ బీఆర్ఎస్ మాత్రమేనని, అందుకే ప్రజలు తమ ఇంటి పార్టీగా అక్కున చేర్చుకుంటున్నారని పేర్కొన్నారు. అబద్ధాలతో గద్దెనెక్కిన రేవంత్‌రెడ్డిని గద్దెదింపేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. బీఆర్ఎస్ పార్టీపై జనంలో విశ్వాసం మరింత పెరిగిందన్నారు. గ్రామగ్రామాన ప్రజలు మళ్లీ కేసీఆరే సీఎం కావాలని అంటున్నట్లు తెలిపారు. రేవంత్‌రెడ్డికి దమ్ముంటే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలన్నారు. రజతోత్సవ సభకు నియోజకవర్గవ్యాప్తంగా ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చేందుకు ఉత్సాహం చూపుతున్నారని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు కర్రె వెంకటయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాష్ట్ర నాయకుడు కల్లూరి రామచంద్రారెడ్డి, మాజీ జడ్పీటీసీ తోట కూరి అనూరాధ, పీఏసీఎస్ చైర్మన్ ఇమ్మడి రామిరెడ్డి, యువజన విభాగం నియోజకవర్గ కన్వీనర్ గడ్డమీది రవీందర్‌గౌడ్, మాజీ ఎంపీటీసీలు కాల్నే అయిలయ్య, ఎర్ర పోచయ్య, బీఆర్ఎస్ పట్టణ సెక్రటరీ జనరల్ పాపట్ల నరహరి, మండల సెక్రటరీ జనరల్ కసావు శ్రీనివాస్, నాయకులు గుండ్ల పల్లి వెంకటేశ్‌గౌడ్, మిట్ట వెంకటయ్య, పట్టణ యువజన విభాగం అధ్యక్షుడు ముక్యర్ల సతీశ్‌యాదవ్, మాజీ సర్పంచ్‌లు తోటకూరి బీరయ్య, పల్లెపాటి బాలయ్య, బైరగాని పుల్లయ్య, మార్కెట్ మాజీ డైరక్టర్ బూడిద అయిలయ్య, బీసీ విభాగం మండలాధ్యక్షుడు కవిడె మహేందర్, కళ్లెం స్వాతి, ఆవుల సాయి, రేపాక స్వామి, రేపాక రమేశ్, మైనార్టీ సెల్ మండలాధ్యక్షుడు అహ్మద్ పాల్గొన్నారు.

రజతోత్సవ సభ కోసం ఎదురుచూస్తున్న జనం

- బూడిద భిక్షమయ్యగౌడ్, మాజీ ఎమ్మెల్యే

కేసీఆర్ పాలనలో సంతోషంగా గడిపామని, మళ్లీ కేసీఆరే రావాలని ప్రజలు కోరుకుంటున్నారని మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్యగౌడ్ అన్నారు. రజతోత్సవ సభను కలిసికట్టుగా విజయవంతం చేసేందుకు కృషి చేయాలన్నారు. కాంగ్రెస్ మార్పు అంటే ఎంతో గొప్పగా ఉంటుందని భావించిన ప్రజలు తీవ్రంగా మోసపోయామని బాధపడుతున్నారని పేర్కొన్నారు. రుణమాఫీ, రైతుభరోసాపై చర్చకు సిద్ధమని కేటీఆర్, హరీశ్‌రావు సవాల్ విసిరితే సీఎం రేవంత్‌రెడ్డి ఇప్పటికీ ఉలుకూ పలుకు లేదని విమర్శించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని చెప్పి స్థానిక సంస్థల ఎన్నికలు పెట్టకుండా కాలయాపన చేస్తున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ రజతోత్సవ సభ కోసం దేశంలోని కోట్లాది మంది ప్రజలు ఎదురుచూస్తున్నారని అన్నారు. కేసీఆర్ ఏం మాట్లాడతారనే ఉత్కంఠ ప్రజల్లో నెలకొందన్నారు. రాష్ట్ర ప్రజానీకానికి ఈ సభ ధైర్యాన్నిస్తుందని తెలిపారు.

కేసీఆర్ పాలనే శ్రీరామరక్ష : క్యామ మల్లేశ్

కేసీఆర్ పాలనే తెలంగాణకు శ్రీరామరక్ష అని బీఆర్ఎస్ పార్టీ భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జి క్యామ మల్లేశ్ అన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీల అమలుపై గ్రామాల్లో బీఆర్ఎస్ శ్రేణులు నిలదీయాలన్నారు. అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రజలను అరిగోస పెడుతున్నదన్నారు. వారి పాలనలో రాష్ట్ర అభివృద్ధి పదేండ్లు వెనక్కి పోయిందని తెలిపారు. 27న జరిగే రజతోత్సవ సభకు పెద్దసంఖ్యలో తరలిరావాలని కోరారు.

బీబీనగర్‌లో చలో వరంగల్ రజతోత్సవ సభ వాల్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి

పండుగలా బీఆర్ఎస్ రజతోత్సవ సభ

- మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి

బీబీనగర్, ఏప్రిల్ 17 : బీఆర్ఎస్ రజతోత్సవ సభను పండుగలా నిర్వహించుకోబోతున్నామని, పార్టీ శ్రేణులు సభను విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు బీబీనగర్ మండల కేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన పార్టీ నాయకుల సన్నాహక సమావేశంలో ఆయన పాల్గొని చలో వరంగల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పైళ్ల మాట్లాడుతూ పార్టీ అధినేత కేసీఆర్ స్థాపించిన బీఆర్ఎస్ 24 వసంతాలు పూర్తి చేసుకుని 25లోకి అడుగిడుతున్న క్రమంలో పార్టీ శ్రేణులు రజతోత్సవ సభకు లక్షలాదిగా తరలి రావాలని పిలుపునిచ్చారు. కేసీఆర్‌ను మూడోసారి ముఖ్యమంత్రిగా చేయడం కోసం తెలంగాణ ప్రజలు ఎదురు చూస్తున్నారన్నారు. పార్టీ బలోపేతం కోసం ప్రతి కార్యకర్త పని చేయాలన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఎర్కల సుధాకర్‌గౌడ్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బొక్క జైపాల్‌రెడ్డి, గాదె కవితానరేందర్‌రెడ్డి, చెంగలి కిషన్ రావు, ఆకుల ప్రభాకర్, మల్లగారి శ్రీనివాస్, పార్టీ మండలాధ్యక్షుడు రాచమల్ల శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి చింతల సుదర్శన్‌రెడ్డి, నాయకులు పిట్టల అశోక్, గోరుకంటి బాలచందర్, మంచాల రవికుమార్, కొంతం లింగయ్యగౌడ్, కొలను దేవేందర్ రెడ్డి, తలబోయిన గణేశ్ యాదవ్, పంజాల సతీశ్, మాజీ ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌వీ పాదయాత్రలో పాల్గొన్న జడ్పీ మాజీ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చింతల వెంకటేశ్వర్‌రెడ్డి తదితరులు

మండుటెండలోనూ ఉత్సాహంగా పాదయాత్ర

- యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహుడి పాదాల చెంతకు బీఆర్ఎస్‌వీ యాత్ర
- స్వాగతం పలికి వెంట నడిచిన బీఆర్ఎస్ నేతలు

భువనగిరి అర్బన్, ఏప్రిల్ 17: బీఆర్ఎస్ రజతోత్సవ సభను జయప్రదం చేయాలని కోరుతూ బీఆర్ఎస్‌వీ ఆధ్వర్యంలో చేపడుతున్న పాదయాత్ర ఎర్రటెండలోనూ ఉత్సాహంగా సాగింది. ఈ నెల 15న మత్స్యగిరిలో ప్రారంభమైన యాత్ర గురువారం భువనగిరి, రాయగిరి మీదుగా యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి పాదాల వద్దకు చేరుకున్నది. ఈ సందర్భంగా భువనగిరిలో జడ్పీ మాజీ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చింతల వెంకటేశ్వర్‌రెడ్డి ఆ పార్టీ జిల్లా కార్యాలయం వద్ద స్వాగతం పలికి పాదయాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం పాటుపడిన ఏకైక పార్టీ బీఆర్ఎస్ అన్నారు. ప్రజల పార్టీ అయిన బీఆర్ఎస్ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. రజతోత్సవ సభకు నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో తరలిరావాలని కోరారు. అనంతరం రాయగిరి వద్ద మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్యగౌడ్ స్వాగతం పలికి పాదయాత్రలో పాల్గొన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్‌వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కడారి స్వామియాదవ్, యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వల్లమల్ల కృష్ణ, విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శి బురగు నవీన్, కార్యదర్శి ప్రశాంత్, పీఏసీఎస్ చైర్మన్ నోముల పరమేశ్వర్‌రెడ్డి, మోత్కూర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చిప్పలపెల్లి మహేంద్ర, నాయకులు సామ రాజేందర్‌రెడ్డి, సందెల సుధాకర్, కుతాడి సురేశ్, కృష్ణ, బూరుగు నవీన్, శివవెంకట్, నాగారం ప్రశాంత్, అవినాశ్, కృష్ణ, ప్రవీణ్, రవికుమార్, గాజుల నవీన్, హరీశ్, మనోహర్, నరేశ్ పాల్గొన్నారు.

AL RAHMAN
COLLEGE OF EDUCATION (B.Ed)
(Recognized by NCTE, New Delhi & Affiliated to M.G.University, Nalgonda)
Sy No:590, Buddharam Road, Charlapaly, Nalgonda - 508001
E.Mail:aresnlg@gmail.com Cell No. 9885366549
WANTED FACULTY
Application are invited for the posts of Lecturers as follows.
1.PEDAGOGY SUBJECTS : No of post-02
(a) philosophy (b) Biological Science
Qualification - Master Degree in concern subjects with 55% of marks and 55% Marks in M.Ed with NET/SLET/Ph.D
2.PERFORMING ART TEACHER: No of post-01
Qualification:- Postgraduate Degree in performing arts with minimum 55percent marks or the equivalent grade
NOTE: preference will be given for experienced candidate for all posts, The eligible candidate can send their applications forms to the college along with Xerox copies & two passport size photos on before 21/04/2025.
CONTACT Secretary / correspondent
9885366549 / 9000837086

బొల్లవానికుంట కబ్జా

కట్టను కూల్చి.. మట్టి పూడ్చిన అధికార పార్టీ నేత

ఐదెకరాల కుంట ఆక్రమణ

యాదగిరిగుట్ట: గౌరాయిపల్లిలో కబ్జాకు గురైన బొల్లవాని కుంట

యాదగిరిగుట్ట, ఏప్రిల్ 17 : యాదగిరిగుట్ట మండలం గౌరాయిపల్లి గ్రామంలోని బొల్లవాని కుంటను అదే గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కొల్లగొడుతున్నాడు. మట్టితో పూడ్చి మొత్తం కుంటను చదును చేశాడు. గౌరాయిపల్లి నుంచి సాదువెల్లి గ్రామానికి వెళ్లే దారిలో ఐదెకరాల విస్తీర్ణంలో బొల్లవానికుంట ఉంది. ఈ కుంట ఆధారంగా బోర్లు, బావుల్లోని నీటితో చుట్టుపక్కల రైతులు వ్యవసాయం చేసుకుంటున్నారు. కాగా, సదరు కాంగ్రెస్ నేత ఇటీవల కుంటకు సంబంధించిన కట్టను ధ్వంసం చేసి, మొత్తం ఐదెకరాల విస్తీర్ణంలో ఉన్న కుంటను మట్టిని నింపి చదువును చేశాడు. ఇదంతా బాహాటంగా జరుగుతున్నా ఇరిగేషన్ అధికారులు పట్టించుకోవడం లేదని చుట్టుపక్కల రైతులు వాపోతున్నారు. ఈ కుంట లేకుంటే మా భూములు పడావు పడుతాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నియోజకవర్గంలోని అధికార పార్టీకి చెందిన ముఖ్య ప్రజాప్రతినిధి అండదండలు చూసుకుని ఇష్టారాజ్యంగా కుంటను కబ్జా చేస్తున్నాడని మండిపడుతున్నారు. కాగా, బొల్లవాని కుంట ధ్వంసం చేయడంతోపాటు కబ్జా చేశారని యాదగిరిగుట్ట ఇరిగేషన్ శాఖ ఈఈ అశోక్ ఆనంద్ ఈ నెల 8న జిన్నా సాగర్‌రెడ్డి అనే వ్యక్తిపై యాదగిరిగుట్ట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అయినా నేటికీ పోలీసులు అతడిపై కేసు నమోదు చేయలేదని రైతులు వాపోతున్నారు. అధికార పార్టీ కీలక ప్రజాప్రతినిధి అండదండలు ఉండడంతో పోలీసులు జంకుతున్నట్లు ఆరోపిస్తున్నారు.

పోలీసులు స్పందించకపోతే కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తాం

గత నెల 21న బొల్లవాని కుంట పరిశీలనకు వెళ్లాం. కుంట కట్టను పూర్తిగా ధ్వంసం చేసి చదును చేశారు. ఆ పక్కనే భూమి ఉన్న జిన్నా సాగర్‌రెడ్డి కబ్జా చేసినట్లు మా విచారణలో తేలింది. కుంటను తిరిగి పునరుద్ధరించాలంటూ అతడికి రెండు వారాలు గడువు ఇచ్చాం. ఫలితం లేకపోవడంతో పోలీసులకు అన్ని ఆధారాలతో ఈ నెల 8న ఫిర్యాదు చేశాం. పోలీసులు చర్యలు తీసుకోకపోతే కలెక్టర్ ఫిర్యాదు చేస్తాం.

– బాలకృష్ణ, డీఈఈ, ఇరిగేషన్ విభాగం యాదగిరిగుట్ట డివిజన్

రజతోత్సవ సభ పోస్టర్ ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్

రజతోత్సవ సభను విజయవంతం చేయాలి

- మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్

కోదాడ రూరల్, ఏప్రిల్ 17 : ఈనెల 27న వరంగల్‌లో నిర్వహించనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ పిలుపునిచ్చారు. మండల పరిధిలోని గుడిబండ గ్రామంలో మాజీ ఎంపీపీ చింతా కవితారాధారెడ్డి నివాసంలో గురువారం నిర్వహించిన పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన హాజరై మాట్లాడారు. నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో సభకు బయల్దేరాలని, గ్రామాల్లోని పార్టీ దిమ్మెలకు గులాబీ రంగులు అద్ది సభ లోగోను ముంద్రించాలని సూచించారు. సభకు బయల్దేరే ముందు గ్రామశాఖ అధ్యక్షులు పార్టీ జెండాను ఎగురవేయాలని, ప్రతి కార్యకర్త గులాబీ చొక్కా ధరించాలని సూచించారు. ఈ మహాసభలో కేసీఆర్ తెలంగాణ ప్రజలు, నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేస్తారని, ప్రతీ మాట వినాలంటే సభాస్థలానికి ముందుగా చేరుకోవాలన్నారు. అనంతరం సభ పోస్టర్‌ను ఆవిష్కరించారు. నియోజవర్గ కోఆర్డినేటర్ కోదాటి ప్రదీప్ అధ్యక్షత వహించిన ఈ సమావేశంలో మాజీ ఎంపీపీ చింతా కవితారెడ్డి, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి శెట్టి సురేశ్‌నాయుడు, చిమిర్యాల మాజీ పీఏసీఎస్ చైర్మన్ ముత్తవరపు రమేశ్, మాజీ సర్పంచ్ గడిపూడి శ్రీకాంత్, దొంతగాని అప్పారావు, బెల్లకొండ బ్రహ్మం, భిక్షం, ఛోటు, అన్నెం కోటిరెడ్డి, పాల్గొన్నారు.

ఐపీఎల్ హోరు... బెట్టింగ్ జోరు

చక్రం తిప్పుతున్న బుకీలు

పట్టణాల నుంచి పల్లెల దాకా పాకిన జూదం
సబ్ బుకీలను ఏర్పాటు చేసుకుని విస్తరిస్తున్న వైనం
రూ.లక్షల్లో పోగొట్టుకుంటున్న బాధితులు
మిత్తికి అప్పులు ఇచ్చి మరీ ఆడిస్తున్న దళారులు
యువత, విద్యార్థులు, చిరుద్యోగులే టార్గెట్

నేరేడుచర్ల, ఏప్రిల్ 17 : ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) అంతటా ఉర్రూతలూగిస్తుండగా, ఇదే అదునుగా బుకీలు రెచ్చిపోతున్నారు. బెట్టింగ్ ఊబిలోకి యువతను దింపి వారి జీవితాలతో ఆడుకుంటున్నారు. ఈ మాయాజూదంలో అత్యాశకు పోయినవారు అప్పుల పాలై ఆస్తులు అమ్ముకుంటున్నారు. హుజూర్‌నగర్ నియోజకవర్గంలోని పలు గ్రామాలకు చెందిన యువత సుమారు కోటి రూపాయల వరకు ఐపీఎల్ బెట్టింగ్‌లో పొగొట్టుకున్నట్లు తెలుస్తున్నది. నేరేడుచర్ల, గరిడేపల్లి, హుజూర్‌నగర్‌కు చెందిన ముగ్గురు వ్యక్తులు సుమారు రూ.40 లక్షలు నష్టపోయినట్లు ప్రచారం జరుగుతున్నది. మేళ్లచెరువు చెందిన కొందరు కోదాడ వెళ్లి బెట్టింగ్‌లో పాల్గొంటున్నట్లు సమాచారం. హుజూర్‌నగర్ పట్టణంలోనూ చాప కింద నీరులా వ్యాప్తిస్తున్నది. ఉమ్మడి జిల్లావ్యాప్తంగా కోట్ల రూపాయల్లో బెట్టింగ్ దందా సాగుతున్నది.

గ్రామాలకూ విస్తరణ

ఐపీఎల్ మ్యాచ్‌ల నేపథ్యంలో బెట్టింగ్ రాయుళ్లు రెచ్చిపోతున్నారు. గతంలో నగరాలు, పట్టణాలకే పరిమితమైన క్రికెట్ బెట్టింగ్‌ను స్మార్ట్‌ఫోన్, ఇంటర్నెట్ ఆధారంగా చిన్న చిన్న గ్రామాలకూ విస్తరించారు. వాట్సాప్, టెలిగ్రామ్ వంటి సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్స్ ద్వారా ఊబిలోకి లాగుతున్నారు. లాడ్జీలు, హోటళ్లు, అపార్ట్‌మెంట్లు, ఇండ్లు, కేఫ్‌లు, బార్ అండ్ రెస్టారెంట్లు అడ్డాగానూ బెట్టింగ్ దందా సాగిస్తున్నారు. జిల్లాల వారీగా బుకీలు చక్రం తిప్పుతుండగా, పలు ప్రాంతాల్లో సబ్‌బుకీలను ఏర్పాటుచేసుకుని యువత, కాలేజీ విద్యార్థులు, ప్రైవేటు ఉద్యోగులను టార్గెట్ చేస్తున్నారు. బెట్టింగ్ పాల్గొన్న వ్యక్తి ఓడిపోయి డబ్బులు కోల్పోయినా, వడ్డీకి అప్పులు ఇచ్చి మరీ ఆడిస్తూ పీల్చి పిప్పి చేస్తున్నారు.

మ్యాచ్‌లో ప్రతి అంశాన్ని బుకీలు బెట్టింగ్‌గా మలుస్తున్నారు. ఫోర్, సిక్స్, హాఫ్ సెంచరీ, సెంచరీ అంటూ బ్యాట్స్‌మన్‌పై, బౌలింగ్‌లో ఏ ఓవర్‌లో ఏ బ్యాట్స్‌మన్ అవుట్ అవుతారు? అని పందేలు కాస్తున్నట్లు తెలుస్తున్నది. మ్యాచ్ స్వరూపాన్ని బట్టి ఒంటి చేత్తో ఆటను మార్చగలిగే సత్తా ఉన్న బ్యాట్స్‌మన్లు, బౌలర్లపై వేలల్లో బెట్టింగ్ నడుపుతున్నట్లు సమాచారం.

బెట్టింగ్ సాగుతున్నదిలా..

ఈ బెట్టింగ్ వ్యవహారంలో బుకీ, ఫంటర్‌కు మధ్య పరిచయం ఉండదు. ఆన్‌లైన్ ఖాతాల ద్వారా లావాదేవీలు సాగుతున్నాయి. బుకీలు ఎవరి కంటే వారికి అవకాశం ఇవ్వరు. వారి పరిధిలోని ఏజెంట్లు, నమ్మకం ఉన్న సభ్యుడు సిఫార్సు చేయాల్సి ఉంటుంది. ఇలా బెట్టింగ్‌కు అర్హత పొందిన వారిని ఫంటర్ అంటారు. బుకీ అకౌంట్‌లో కొంత డబ్బును జమ చేసిన రోజు నుంచే ఫంటర్‌కు బెట్టింగ్‌లో పాల్గొనే చాన్స్ ఇస్తారు. మ్యాచ్ ప్రారంభమ్యే సమయానికి అరగంట ముందు ఎంత మంది ఫంటర్లు బెట్టింగ్‌కు దిగుతారో ఫోన్ చేసి బుకీకి తెలుపుతారు. గెలుపొందిన తర్వాత బుకీ మరుసటి రోజు బ్యాంక్ సమయానికి, లేదా యూపీఐల ద్వారా ఫంటర్ ఖాతాలో డబ్బు జమ చేస్తారు. ఒకవేళ ఫంటర్ ఓడిపోతే వారు కూడా అదే తరహాలో నగదు జమ చేయాల్సి ఉంటుంది. అనంతరం ఆ ఫోన్ నెంబర్లు, వాట్సాప్ బంద్ చేసి మరుసటి రోజు మ్యాచ్ ప్రారంభానికి ముందు ఆన్ చేస్తున్నారు.